విశాలాంధ్ర
➡ విశాఖపట్నం
➡ అనకాపల్లి
➡ అల్లూరి సీతారామరాజు

విద్యార్థి మరణం ప్రభుత్వ హత్యే

టీడీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత

విశాలాంధ్ర - పాయకరావుపేట: పట్టణంలోని దుర్గాకాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శ్లాబ్ రాయి పడి మృతి చెందిన తులసి సిద్దు ప్రసన్న మరణం ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని టీడీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఆరోపించారు. మంగళవారం పాఠశాలను, పడిన శ్లాబు రాయిని పరిశీలించారు. మరణించిన విద్యార్థి తల్లిదండ్రులను పరామర్శించారు. వంగలపూడి అనిత పాఠశాలను సందర్శించిన సమయంలో ఎంఈఓ, ఎస్సై లేకపోవడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థి మరణిస్తే సంబంధిత పనులు చేసిన వారిపై ఎందుకు కేసులు పెట్టలేదని, చిన్న పిల్లల ప్రాణాలంటే లెక్క లేకుండా పోతుందా అని ఎంఈఓ గాంధీని ఫోన్‌లో ప్రశ్నించారు. తాను వచ్చినా ఎస్సై స్థాయి అధికారి రాకపోవడంతో పోలీస్‌స్టేషన్‌కు వెళ్లారు. ఎంఈఓపై ఎందుకు కేసు నమోదు చేయలేదని ఏఎస్సైని ప్రశ్నించారు. బిల్లులు రాలేదని, ఆరునెలలుగా పనులు ఆగిపోతే ఇంజనీరింగ్ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కాసులకు కక్కుర్తి పడి ఎంఈఓ పట్టించుకోవడం లేదన్నారు. కుటుంబాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం ముందుకు రాలేదన్నారు. విద్యార్థి మరణానికి కారణమైన నాడు నేడు పనులు చేస్తున్న మేస్త్రి, ఎంఈఓ కెవిఎన్ గాంధీ, సంబంధిత వారిపై చర్యలు తీసుకోవాలంటూ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం పార్టీ తరుపున మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను, ఎంపీటీసీ మల్లపురెడ్డి రమాకుమారి, అమలకంటి అబద్దం, బొంది కాశీవిశ్వనాద్, యాళ్ల వరహాలబాబు, కంకిపాటి వెంకటేశ్వరరావు, చిక్కాల శ్రీను, పల్లా విలియం కేరి, పెదిరెడ్డి నాగ వెంకటరమణ, వేములపూడి అప్పారావు, గంపల చినరాజు, చిరుకూరి పేర్రాజు, బోడపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జిందాల్‌ను విశాఖ స్టీల్‌ప్లాంట్‌లోకి అనుమతించం

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: స్టీల్‌ప్లాంట్‌లోకి జిందాల్ యాజమాన్యాన్ని అడుగుపెట్టనివ్వమని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు అన్నారు. విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ సమావేశం ఉక్కునగరంలోని సిభవన్‌లో మంగళవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ మాట్లాడుతూ స్థానిక యాజమాన్యం దేశంలో స్టీల్ తయారు చేసే ప్రైవేట్ పరిశ్రమలతో ఈ ప్లాంట్ నడపాలని ఆలోచన తక్షణం విరమించుకునే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. దీని ద్వారా స్టీల్ ప్లాంట్‌కి ఉన్న శాశ్వత వినియోగదారులను కోల్పోవడంతో పాటు మన అమ్మకాలపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని తద్వారా స్టీల్ ప్లాంట్ మనుగడ ప్రశ్నార్థకమవుతుందని ఆయన వివరించారు. సమావేశంలో పోరాట కమిటీ చైర్మన్ సిహెచ్ నర్సింగరావు, పోరాట కమిటీ కోకన్వీనర్ నీరుకొండ రామచంద్రరావు, పోరాట కమిటీ కన్వీనర్ కెఎస్ఎన్ రావు, కో కన్వీనర్ జె అయోధ్యరామ్, అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి కెవిడి ప్రసాద్, పోరాట కమిటీ నాయకులు జె.రామకృష్ణ, మసేన్ రావు, వైటి దాస్, యు.రామస్వామి, వై.మస్తానప్ప, బొడ్డు పైడిరాజు, దొమ్మేటి అప్పారావు, వరసాల శ్రీనివాస్, డివి రమణారెడ్డి, డి.సురేష్ బాబు, వరంధామయ్య, జెర్రిపోతుల ముత్యాలు, రామ్ కుమార్, టి.జగదీష్, శ్రీనివాస్ నాయుడు, గుమ్మడి నరేంద్ర, నమ్మి సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

జనసేన కార్యవర్గం ఏర్పాటు

విశాలాంధ్ర - ఆనందపురం: మండల జనసేన నూతన కార్యవర్గాన్ని భీమిలి జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ సందీప్ పంచకర్ల ఆధ్వర్యంలో సోమవారం ఆనందపురం మండల రూరల్ పార్టీ కార్యాలయంలో ప్రకటించారు. మండల పార్టీ ప్రెసిడెంట్ తమ్మిన అప్పలరాజు, ప్రధాన కార్యదర్శి కోరుకొండ మూర్తి, వైస్ సర్పంచులు, కార్యదర్శులకు నియామక పత్రాలు అందజేశారు. ఉపాధ్యక్షులుగా శివ కృష్ణ, బాలు, కార్యదర్శులు బొద్దాపు గోవిందు, డాక్టర్ వి.సన్యాసి నాయుడు, బంగారు నాయుడు, నర్సింగరావు, కళ్యాణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జానకృష్ణ, మండల బూత్ కమిటీ కన్వీనర్లు ఆల్లిరాజు, మీసాల నాగేశ్వరరావు, ప్రశాంత్, కె.శంకర్రావు, రాంపల్లి సురేష్, కోరాడ శంకరరావులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఆర్.కృష్ణయ్య, మజ్జి శ్రీను, దివాకర్ పాల్గొన్నారు.

నారా భువనేశ్వరిని కలిసిన టీడీపీ నేతలు

విశాలాంధ్ర - యస్.రాయవరం: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరిని ఎస్.రాయవరం టిడిపి నాయకులు కలిశారు. మంగళవారం టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఆధ్వ ర్యంలో రాజమహేంద్రవరంలో ఉన్న భువనేశ్వరిని కలిసి సంఘీభావం తెలిపారు. చంద్రబాబు నాయుడు చేసిన సేవలను గుర్తు చేస్తూ ఆయన కడిగిన ముత్యం లాగా వస్తారని తమ కార్యకర్తలు అందరం కలిసిమెలిసి పోరాటం చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు అమలకంటి అబద్దం, టిడిపి సీనియర్ నాయకులు ఎస్. వెంకటరాజు, కందుల వెంకటేశ్వరరావు, తుమ్మపాల నాగేశ్వరరావు, పల్లెల బుజ్జి, తన్నీరు ఎరకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏయూ రిజిస్ట్రార్‌ను అభినందించిన ఏపీ సీఐడీ చీఫ్



విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆంధ్రవిశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా అదనపు బాధ్యతలు స్వీకరించిన ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రైం ఇన్వెస్టిగేషన్ డిపార్ట్మెంట్ సిఐడి చీఫ్ ఎన్.సంజయ్ అభినందించారు. మంగళవారం అమరావతిలోని తన కార్యాలయంలో ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతిష్టాత్మక ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా బాధ్యతలను చేపట్టడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆచార్య స్టీఫెన్‌ను సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు.

ఏసీబీ వలలో జాయింట్ సబ్ రిజిస్టర్-2 శ్రీనివాస్‌లు

15 వేలు లంచం తీసుకుంటూ....

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో అవినీతి విలయతాండవం చేస్తుంది. రోజు నిత్య కళ్యాణం పచ్చ తోరణంలా ముడుపులు వచ్చే సబ్ రిజిస్టర్ల కార్యాలయాల్లో అవినీతికి అడ్డూ అదుపు లేకుండా పోయింది. విశాఖపట్నం సూపర్ బజార్ ప్రధాన సబ్ రిజిస్టర్ కార్యాలయంలో మంగళవారం ఏసీబీ వలలో జాయింట్ సబ్ రిజిస్టర్ కె.శ్రీనివాసులు 15 వేలు లంచం తీసుకుంటుండగా దొరికిపోయారు. మార్ట్గేజ్ రిలీజ్ డాక్యుమెంట్ కోసం శ్రీనివాసులు లంచం అడిగినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు వలపన్ని పట్టుకున్నారు. ప్రైవేట్ అసిస్టెంట్ డాక్యుమెంట్ రైటర్ ఎస్ లక్ష్మి, వి.వెంకట్రావు ద్వారా మార్ట్ గేజ్ రిలీజ్‌కు ఒప్పందం కుదిరినట్లు ఏసీబీ అధికారుల విచారణలో వెల్లడైంది. ఏసీబీ అడిషనల్ ఎస్పీ శ్రావణి ఆధ్వర్యంలో సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేశారు. ప్రైవేట్ డాక్యుమెంట్ రైటర్లు, కార్యాలయ సిబ్బందిని విచారించారు.

జగనన్న ఆరోగ్య సురక్షను వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - యలమంచిలి: మండలంలో వాడ నరసాపురం గ్రామ సచివాలయ పరిధిలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్య సమస్యలను గుర్తించి ఉచితంగా వైద్యంతో పాటుగా మందులను కూడా పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చైర్మన్ సుకుమార్ వర్మ, తహశీల్దార్ పి.భాగ్యవతి, ఎంపీడీఓ కె.ఎస్. కొం దలరావు, జెడ్పీటీసీ దూళి నాగరాజు, వైసీపీ మండల కన్వీనర్ పిన్న మరాజు రాదా సుందర సుబ్బరాజు(కిషోర్ రాజు), మాజీ మండల కన్వీ నర్ జి.శ్రీనుబాబు, సచివాలయ కన్వీనర్ కొవిరి రామకృష్ణ పాల్గొన్నారు.



డుంబ్రిగుడ: మండలంలోని గసభా పంచాయతీలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జెడ్పీటీసీ చటారి జానికమ్మ పాల్గొని మాట్లాడారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తద్వారా ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా వైసీపీ కార్య నిర్వాహక సభ్యురాలు లీలారాణి, కొల్లాపుట్ సెగ్మెంట్ ఎంపీటీసీ జమ్ము, వైసీపీ మండల అధ్యక్షుడు చిక్కుడు మల్లేశ్వరరావు, జేపిఎస్ మండల కన్వీనర్ గణపతి, వైసీపీ కార్యకర్తలు హరి సాంబయ్య బలరాం తదితరులు పాల్గొన్నారు.

ఏఎల్ పురం పీహెచ్‌సీ వద్ద దుర్గంధం

విశాలాంధ్ర - గొలుగొండ: మండలంలో మేజర్ పంచాయతీ ఎ.యల్ పురం గ్రామ శివారులో ఉన్న పీహెచ్‌సీ సమీపంలో ప్రధాన రహదారిపై పశువుల కళేబరాలు దర్శనమిస్తున్నాయి. దీంతో గ్రామ సింహాలు కళేబరాన్ని తింటున్నాయి. దీంతో ఆ ప్రాంతమంతా విపరీతమైన దుర్వాసన వెదజల్లడంతో పరిసరాల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా ఆ రహదారిలో ప్రయాణించే వాహనదారులు కూడా ఇబ్బందులు పడుతూ రాకపోకలు సాగిస్తున్నారు. మృతి చెందిన పశువును ఎవరో తీసుకొచ్చి డంపింగ్ యార్డ్ వద్ద పడేసి ఉంటారని సమీప రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

మాడుగులలో ఫిష్ ఆంధ్ర ఏర్పాటు

విశాలాంధ్ర - వి.మాడుగుల: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా ప్రజలకు నాణ్యమైన చేపలను పరిశుభ్రమైన వాతా వరణంలో అందించేందుకు గాను మాడుగులలో దుర్గాలమ్మ ఆలయం ఎదురుగా పంచాయతీ ఖాళీ స్థలంలో ఫిష్ ఆంధ్ర షాప్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ ఉత్తర్వులు జారీ అయ్యాయని మాడుగుల ఎంపిపి పెదబాబు తెలిపారు. ఫిష్ ఆంధ్ర షాప్ ఏర్పాటుకు మాడుగులకు చెందిన దళాయి మాలిబాబుకు ప్రభుత్వం అందించిన ఆర్డర్ కాపీను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యడ్ల కళావతి, ఉప సర్పంచ్ శ్రీనాథు శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి సిహెచ్.నాయుడు, పంచాయతీ వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

ఎస్టీ కమిషన్ సభ్యురాలికి పితృవియోగం

విశాలాంధ్ర - అనంతగిరి: ఎస్టీ కమిషన్ సభ్యురాలు కొర్ర రామలక్ష్మి తండ్రి అనారోగ్యంతో మృతి చెందగా ఈమె కుటుంబాన్ని కమిషన్ చైర్మన్ పరామర్శించారు. ఆమె సొంత గ్రామం శృంగవరపుకోట మండలం భర్తపురం గ్రామంలో గల ఆమె కుటుంబ సభ్యుల వద్దకు శంకర్రావు వెళ్లి పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుంకరి ఈశ్వరరావు, ఎస్.కోట మాజీ ఎంపీపీ అప్పారావు, సిరగం రాంబాబు, కాండ్రేగుల విష్ణు తదితరులు పాల్గొన్నారు.

పెంచిన విద్యుత్ చార్జీలు రద్దు చేయాలి

విశాలాంధ్ర - విశాఖ : రాష్ట్ర ప్రభుత్వం భారీగా పెంచిన కరెంటు చార్జీలను రద్దు చేయాలని, లేదంటే రాష్ట్రవ్యాప్తంగా మరో విద్యుత్తు పోరాటం నిర్వహించవలసి వస్తుందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.మన్మధరావు హెచ్చరించారు. సీపీఐ పూర్ణా మార్కెట్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం భారీగా పెంచిన కరెంటు ఛార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పూర్ణా మార్కెట్‌లో కరపత్రాలు పంపిణీ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యుత్తు సంస్కరణలను బీజేపీ పాలిత రాష్ట్రాలే వ్యతిరేకిస్తున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ఉత్సాహంగా విద్యుత్ సంస్కరణలు అమలు చేయడానికి పూనుకుంటూ సామాన్య, మధ్య తరగతి ప్రజలపై, రైతాంగంపై తీవ్రమైన భారాలను మోపడానికి సిద్ధమవుతోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మేస్త్రీ లు బి.సాంబయ్య, జి.సూరిబాబు, శ్రీనివాసరావు, పైడిరాజు, రాము పాల్గొన్నారు.

మల్కాపురం: సీపీఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు మల్కాపురం ఏరియాలో పల్లె వీధి, నగరాల వీధి, హరిజన వీధి ఇంటింటికి పెంచిన విద్యుత్ చార్జీలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్ల ప్రతిపాదనను వెనుకకు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కాండ్రేగుల సత్యాంజనేయ, గుడాల రాంబాబు సారధ్యంలో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. విద్యుత్ భారాలు తగ్గించాలని, విద్యుత్ సంస్కరణలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఎన్‌వి త్రినాథ్, గండి అప్పారావు, డి.గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

అనవసర ఖర్చులకు జీవీఎంసీ నిధులా...!

సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వై.రాంబాబు

విశాలాంధ్ర - పెందుర్తి: ప్రజా సమస్యలను గాలికొదిలేసి జీవీఎంసీ నిధులను అనవసర ఖర్చులకు దుర్వినియోగం చేస్తున్నారని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎర్రిపిల్లి రాంబాబు ఆరోపించారు. జీవీఎంసీ జోన్ 8 లో ఎన్ఏడి కొత్త రోడ్ నుంచి పెందుర్తి జంక్షన్ వరకు 10 కిలోమీటర్ల రహదారికి ఇరువైపుల పైపులైన్లు, కేబుల్ పనుల నిమిత్తం అనేక సార్లు తవ్వటం వలన పెద్ద పెద్ద గోతులు ఏర్పడ్డాయని, దీంతో రోడ్డు పూర్తిగా పాడై తరుచు ప్రమాదాలు జరుగుతున్నాయని వాపోయారు. పలు ఘటనల్లో ద్విచక్ర వాహనదారులు వికలాంగులుగా మారారని, మరికొన్ని ఘటనల్లో ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు వెంకటాపురం నుండి పెందుర్తి వరకు బిఆర్టీఎస్ రోడ్డును మళ్ళీ వేసేందుకు సుమారు 4 కోట్ల రూపాయలు జివిఎంసి నిధులను విడుదల చేస్తున్నట్టు పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ ప్రకటించడాన్ని సీపీఐ ఖండిస్తున్నట్లు రాంబాబు తెలిపారు. నిత్యం ప్రమాదాలు జరుగుతూ శిధిలమైన రోడ్డును గాలికొదిలేసి బాగా ఉన్న రోడ్డుకు నిధులు మంజూరు చేయడం ఏమిటని ప్రశ్నించారు.

చోడవరం ప్రభుత్వాసుపత్రి పని తీరుపై దృష్టిసారించాలి

విశాలాంధ్ర - చోడవరం: చోడవరం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, వైద్య సేవలపై తక్షణమే జిల్లా ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా సమితి సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పేద, బడుగు బలహీనవర్గాల వారు ధర్మాసుపత్రిగా పిలవబడే చోడవరం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి కాస్త "కాసుపత్రి"గా మారుతోందని అన్నారు. ప్రజా వైద్యానికి ప్రభుత్వం నుండి వేతనాలు తీసుకుంటున్న వైద్యాధికారులు ఉదయం పూట కొద్ది సమయం మాత్రమే అవుట్ పేషెంట్ (ఓ.పి) చూస్తూ, మిగిలిన సమయాన్ని వారి వారి ప్రైవేట్ క్లినిక్స్‌లో వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. గతంలో అనకాపల్లి ఎం.పి.నిధులతో సమకూర్చిన అంబులెన్స్‌కు మరమ్మతులు చేయించకుండా పక్కనపెట్టి, ప్రైవేట్ వ్యాపారస్తులతో హాస్పటల్ యాజమాన్యం కుమ్మక్క వుతూ, ప్రైవేట్ అంబులెన్స్‌లను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. శవపరీక్షలు (పోస్టుమార్టం) చేయకుండా అనకాపల్లి పంపిస్తున్నారని, దీనివలన చనిపోయిన యొక్క వ్యక్తి కుటుంబ సభ్యులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని చోడవరంలో పోస్టుమార్టం అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ కాలం చెల్లిన తర్వాత రద్దు చేయకుండా కొనసాగించడంలో గల కారణం ఏమిటని, అభివృద్ధి కమిటీని వెంటనే రద్దు పరచాలని డిమాండ్ చేశారు.

కూడళ్ల అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

జీవీఎంసీ కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: నగరంలో స్మార్ట్ సిటీ పనులలో భాగంగా చేపట్టిన పలు కూడళ్ళు, రోడ్ల విస్తరణ పనులు వేగవంతం చేయాలని జీవీఎంసీ కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన మూడు, నాలుగు, ఐదు జోన్ల పరిధిలోని పెదవాల్తేరు ప్రభుత్వ ఛాతి ఆసుపత్రి రోడ్డు, ఎ.ఎస్.ఆర్. కాలేజీ గ్రౌండ్ జంక్షన్, జగదాంబ జంక్షన్, అక్కయ్యపాలెం మహారాణి పార్లర్ జంక్షన్, న్యూకాలనీ జంక్షన్ అభివృద్ధి పనులను పరిశీలించారు. పెదవాల్తేరు పోలమాంబ గుడి ఎదురుగా ఉన్న ప్రభుత్వ ఛాతి ఆసుపత్రి రోడ్డును పరిశీలించి, 60 అడుగుల రోడ్డు విస్తరణ పనులతోపాటు సెంటర్ మీడియన్, గ్రీనరీ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని, ఈ రోడ్డు విస్తరణకు అడ్డంగా ఉన్న చెట్లను రోడ్డుకు ప్రక్కగా గ్రీనరి ప్రాంతంలోకి మార్పు చేసినందున వాటికి ఎటువంటి హాని కలగకుండా జాగ్రత్త వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షక ఇంజనీర్లు వినయ్ కుమార్, వేణుగోపాల్, జోనల్ కమిషనర్లు విజయలక్ష్మి, శివప్రసాద్, ఆర్.వి.జి.కృష్ణ, ఏ.పి.యు.ఐ. ఎ.ఎం.ఎల్. ప్రతినిధి చేతన్, కార్యనిర్వాహక ఇంజనీరు మత్స్య రాజు, ఎ.ఎం.ఒ.హెచ్.లు డాక్టర్ రాజేష్, డాక్టర్ సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి శనివారం మెడికల్ క్యాంపు

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారి కార్యనిర్వహణాధికారిని డీసీస్ డాక్టర్ రామిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రతి శనివారం కొండపైన భక్తుల సౌకర్యార్థం ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించి కావలసిన మందులు అందజేస్తామని ఈఓతో అన్నారు.

తప్పని డోలి మోతలు

విశాలాంధ్ర - పెదబయలు: అల్లూరి జిల్లా పెదబయలు మండలంలో మారుమూల ప్రాంతాల్లో నేటికీ డోలి మోతలు తప్పడం లేదు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా నేటి వరకు పలు గ్రామాలకు కనీస రహదారి సౌకర్యం లేకపోవడం చాలా బాధాకరం. పలు గ్రామాల్లో వ్యాధులు బారిన పడిన గర్భిణీలను డోలిమోతల ద్వారా ఆసుపత్రులకు తీసుకు వెళ్లాల్సిన పరిస్థితి. అతి మారుమూల ఇంజరి పంచాయతీ సాలేబులు గ్రామంలో గొల్లొరి ప్రిస్కీలా అనే గర్భిణీని డోలిమోత ద్వారా ఆసుపత్రికి తీసుకువెళ్లారు. ఆశ వర్కర్ సాయంతో ప్రధాన రహదారి వరకు తీసుకువచ్చి ప్రైవేట్ వాహనంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సాలెబుల గ్రామంలో రహదారి సౌకర్యం కల్పించి వైద్యం అందేలా చర్యలు చేపట్టాలని ఆ గ్రామ ఆశ వర్కర్ జానకమ్మ, బలరాంలు కోరారు. ఇటీవల గుల్లేల పంచాయతీ రెంజల్ మామిడి గ్రామంలో బొండ దేవకమ్మ అనే గర్భిణీని కూడా డోలి ద్వారా తరలించి ముంచంగిపుట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేర్పించారు. సమయానికి తీసుకెళ్లడం వలన తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని ఇప్పటికైనా మారుమూల గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించాలని పలువురు కోరుతున్నారు.



హెచ్ఎం సస్పెండ్

విశాలాంధ్ర - పాయకరావుపేట: శ్లాబు రాయి పడి విద్యార్థి మృతి చెందిన పట్టణంలోని దుర్గాకాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం కొమ్మూరి ఉమాశంకర్ కమల్ కిరణ్‌ను సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యాశాఖాధికారి ఎం.వెంకట లక్ష్మమ్మ ఆదేశాలు జారీ చేసినట్లు ఎంఈఓ కెవిఎన్ గాంధీ తెలిపారు. పాఠశాలలో శ్లాబ్ రాయి కూలి అదే పాఠశాలలో 4వ తరగతి చదువుకుంటున్న తులసి సిద్దు ప్రసన్న (8) మృతి చెందిన విషయం తెలిసిందే. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారంటూ హెచ్ఎంను సస్పెండ్ చేసినట్లు తెలిపారు.

విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ

పత్రికా ప్రకటన

Rc.No. 9946/2007/L1, (e-186180), తేది. 09-10-2023

ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయునదేమనగా బి.హెచ్.పి.వి. ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటి లిమిటెడ్ వారు, అనకాపల్లి జిల్లా, పరవాడ మండలం, ఆదీ గ్రామం నందలి సర్వే సంఖ్యలు 5/1 to 5/5, 8/1 to 8/11, 8/16,8/18, 221/1 to 221/4, 221/5A, 221/5B, 221/6 to 221/8, 221/9A, 221/9B, 221/12 to 221/14, 221/15A, 221/15B, 221/16 to 221/20, 221/22 to 221/25, 221/26A, 221/26B, 222/1 to 222/10, 222/11A, 222/12 to 222/22, 222/23A, 222/23B, 222/24A, 222/24B, 222/25 to 222/29, 222/31 to 222/34, 223/1 to 223/13, 223/23, 223/24P, 223/25, 223/27 to 223/30, 224/5 to 224/7,224/8A, 224/8C, 224/9 to 224/12, 224/13A, 224/13B, 224/14, 224/15A, 224/15B, 224/17, 224/20A, 224/20B, 224/21A, 224/21B, 224/22 to 224/24, 224/26 to 224/30, 225/1, 225/2, 225/4, 225/5, 225/6B, 225/10A, 225/13 to 225/14, 225/16 to 225/20 & 226/1, 226/2, 226/3, 226/4A, 226/4B, 226/6, 226/7, 226/15B, 226/16 మరియు GVMC area మంత్రిపాలెం గ్రామం నందలి సర్వే సంఖ్యలు 166/1 to 166/17, 167/1 to 167/5, 168/1 to 168/7, 168/9, 169/1 to 169/19 మరియు అనకాపల్లి మండలం, మారేడుపూడి గ్రామం నందలి సర్వే సంఖ్యలు 365/6 to 365/19, 366/1 to 366/23, 366/25 to 366/31,366/33 to 366/36, 375/14, 375/16, 375/18, 375/20, 375/21, 375/24, 275/27 లలో ఎకరములు 34.484 సెంట్లు గల భూమిని VUDA (VMRDA) వారిచే ఆమోదం పొందిన లేఔట్ LP.No. 13/2014 ను రద్దు చేయమని అభ్యర్థన కారణము నిమిత్తము దరఖాస్తు చేసియున్నారు. సదరు దరఖాస్తు అనుమతి నిమిత్తము ఆమోదం పొందిన లే అవుట్‌ను రద్దు పరుచుటకు ఈ కార్యాలయం ఫైల్ ఆన్‌లైన్ నెం. 9946/2007/L1 (e-186180) నందు పరిశీలన నిమిత్తమైయున్నది.

కావున పైన తెలిపిన లేఔట్ LP.No. 13/2014 రద్దు నిమిత్తమై బి.హెచ్.పి.వి. ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటి సభ్యులు ఎవరికైనను ఎవరికైనను అభ్యంతరములు / సలహాలు కలిగియున్న యెడల ఈ ప్రకటన జారీచేసిన తేదీ నుండి 15 రోజులలోపు వి.ఎం.ఆర్.డి.ఏ కార్యాలయమునకు వ్రాతపూర్వకముగా తెలియ జేయవలెను. లేని యెడల ఎట్టి అభ్యంతరములు / సలహాలు లేవని భావించి సదరు దరఖాస్తుపై తదుపరి చర్య తీసుకొనబడునని తెలియచేయుటమైనది.

సం/- మెట్రోపాలిటన్ కమీషనర్, వి.ఎం.ఆర్.డి.ఏ

గ్రామదేవతలను దర్శించుకున్న గుడివాడ

విశాలాంధ్ర - పరవాడ: పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం పంచాయతీలో శ్రీ ముల్లారమ్మ, దుర్గాలమ్మ అమ్మవార్ల ఆలయ ప్రారంభోత్సవాలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్, జడ్పీటీసీ పైలా సన్యాసిరాజు, సీఈసీ సభ్యుడు పైల శ్రీనివాసరావు, సచివాలయ కన్వీనర్ బొంది అచ్చిబాబు, వైసీపీ నాయకులు బొంది మసేను తదితరులు పాల్గొన్నారు.

ఐటీడీఏ వర్కర్లను పర్మినెంట్ చేయాలి

విశాలాంధ్ర - అరకులోయ: అల్లూరి జిల్లా పాడేరు ఐటీడీఏలో పనిచేస్తున్న డైలీ వేజ్, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేసేందుకు కార్మికులందరూ ఐక్యంగా పోరాడాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం ఐటీడీఏ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా సదస్సు అరకులో గిరి జన సంఘం భవనంలో రాజు అధ్యక్షతన జరిగింది. సంవత్సరాల తరబడి ఐటీడీఏలో మ్యూజియం, హెచ్ఎంటిసి, పద్మాపురం గార్డెన్ ఇతర సెక్షన్స్‌లో పనిచేస్తున్న కార్మికులందరినీ అతి తక్కువ వేతనాలతో పని చేస్తున్నారని అన్నారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని, కార్మికులందరికీ పిఎఫ్ ఈఎస్ఐ వర్తింప జేయాలని అన్నారు. సమస్యలు పరిష్కారానికై ఉద్యమానికి సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు దాడి రాజు, రాంబాబు, బృంద, అప్పలస్వామి, గురు తదితరులు పాల్గొన్నారు.

కళాకారుల గుర్తింపు కార్డుల మంజూరుకు గడువు పెంచాలి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: రాష్ట్ర ప్రభుత్వం సాంస్కృతిక శాఖ ద్వారా వివిధ వర్గాల కళాకారులకు ప్రభుత్వం సహాయ సహకారాలు అందించేందుకు గాను దరఖాస్తుల సమర్పణకు గడువును పెంచాలని ఏపీ దళిత బహుజన శ్రామిక యూనియన్ జిల్లా కన్వీనర్ కొల్లి సత్యారావు, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల రాజ్యాధికార వేదిక రాష్ట్ర కన్వీనర్ సూదికొండ మాణిక్యాలరావు జిల్లా సాంస్కృతిక శాఖ కార్యాలయం అధికారిణి ఇంద్రావతిని కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంతో మంది కళాకారులు గుర్తింపు కార్డులు పొందేందుకు ఎదురు చూస్తున్నందున గడువు పెంచాలని కోరారు.

ఆటో డ్రైవర్ల అక్రమ అరెస్టులకు ఖండన

విశాలాంధ్ర - విశాఖ : ఆటో అండ్ మోటార్ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ తో కూడిన సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తామని ఎన్నికల్లో సీఎం జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని 10వ తేదీన 'చలో సీఎం కార్యాలయం' కార్యక్రమానికి ఆటో వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) పిలుపు ఇచ్చిన నేపథ్యంలో మంగళవారం విజయవాడ పోలీసులు పలువురిని అరెస్టు చేయడాన్ని ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐటీయూసీ) నాయకులు వామనమూర్తి ఖండించారు. ఎన్టీఆర్ జిల్లాలో సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, ఆటో వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి గుడాల జనార్ధన్‌తో పాటు ఆటో డ్రైవర్లను విజయవాడ నగర పోలీసులు అక్రమంగా అరెస్టు చేసారన్నారు. డ్రైవర్లను అరెస్టు చేసి ప్రభుత్వం ఏం సాధిస్తుందని ప్రశ్నించారు. వాహనదారులపై భారీగా జరిమానాలు పెంచుతూ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 21, 31లను వెంటనే రద్దు చేయాలని, ఆటోలు, టాటా మ్యాజిక్ వ్యాన్లపై పెండింగ్ పోలీస్, రవాణా శాఖ చలనాలు రద్దు చేసి డ్రైవర్లకు జీవనోపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, గాజువాక

I.P. 04/2022

Between:
సీమకుర్తి వెంకట సత్యనారాయణ ...పిటీషనర్
And:
శ్రీ పప్పు అప్పారావు & అదర్స్ ...రెస్పాండెంట్స్

నోటీసు

To,
R-6: శ్రీమతి సన్నిధి రవళి మాణిక్యం, W/o. Not known to the petitioner, R/o. భాస్కర్ హౌస్, వాటర్ ప్లాంట్ సైడ్ లేన్, అక్కిరెడ్డిపాలెం. బి.హెచ్.పి.వి. పోస్ట్, విశాఖపట్నం జిల్లా-12.
R-12: శ్రీ యస్. ఈశ్వరరావు, S/o.Not known to the petitioner, R/o. అదారి శాంతారావు హౌస్, సింగపూర్ కాలనీ, అక్కిరెడ్డిపాలెం, బి.హెచ్.పి.వి. పోస్ట్, విశాఖపట్నం జిల్లా-12.
R-17: శ్రీ యస్. సూర్యారావు, S/o. Not known to the petitioner, R/o. #1-5-77, పంచాయితీ ఆఫీసు వెనుక, అక్కిరెడ్డి పాలెం. బి.హెచ్.పి.వి. పోస్ట్, విశాఖపట్నం జిల్లా-12.
R-19: శ్రీ యస్. గోవింద్, S/o. Not known to the petitioner, R/o. పంచవటి కాంపౌండ్ వాల్ వెనుక వీధి, అక్కిరెడ్డిపాలెం, బి.హెచ్.పి.వి. పోస్ట్, విశాఖపట్నం జిల్లా-12.
R-21: శ్రీ యస్. భాషా, S/o. Not known to the petitioner, R/o. డోర్ నెం. 1-7-34 ఎదురు ఇల్లు, శ్రీ మల్లా విశ్వనాథం, అక్కిరెడ్డిపాలెం, బి.హెచ్.పి.వి. పోస్ట్, విశాఖపట్నం జిల్లా-12.
R-22: శ్రీ కె. దేముడు, S/o. Not known to the petitioner, R/o. మల్ల పేరంటాలమ్మ గుడి దగ్గర, అక్కిరెడ్డిపాలెం. బి.హెచ్.పి.వి. పోస్ట్, విశాఖపట్నం జిల్లా-12.

ఇందుమూలంగా మీకు తెలియజేయునది ఏమనగా పై కేసునందు మీకు శ్రీ కోర్టువారు కోర్టు ద్వారా పంపిన నోటీసులను మీరు అందుకొనని కారణంగా పేపర్ ప్రకటనద్వారా మీకు నోటీసుజారీ చేసియున్నారు. సదరు కేసు **తేది. 30-10-2023** నాటికి వాయిదా అయివున్నది. సదరు కేసు నందు మీకు ఏవిధమైన అభ్యంతరములుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల పైకోర్టువారి ఎదుట పైన తెలిపిన తేదీన ఉ॥ గం॥10.30 ని॥లకు మీరు స్వయంగా గానీ, ప్లీడర్‌గారి ద్వారా గాని హాజరు అయి తెలుపు కొనవలసినది. లేనియెడల కోర్టువారు మీ పరోక్ష మందు సదరు కేసును పరిష్కరించగలరని ఇందు మూలంగా తెలియజేయడమైనది.

(By Order of the Hon'ble Court)
V.V.V.S.S.M. RAJA RAO
Advocate
Visakhapatnam. Cell: 94408 89502

బాల్య వివాహాల నిలుపుదలపై అవగాహన పెంచాలి

రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: బాల్య వివాహాల నిలుపుదలకు యావత్ సమాజం ప్రతిన బూనాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్(ఏపిఎస్సీపిసీఆర్)సభ్యులు గొండు సీతారాం అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్,మహా విశాఖ నగర పాలక సంస్థ అనకాపల్లి జోన్, స్త్రీ, శిశు, సంక్షేమ శాఖ, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యాన మంగళ వారం పట్టణంలోని గుండాల జంక్షన్ జీవీఎంసీ కమ్యూనిటీ హాల్లో బాల్య వివాహాలు నిషేధ చట్టం 2006, జి.ఓ.నెంబర్.31పై ప్రజా ప్రతినిధులు, వార్డుల సచివాలయాల మహిళా సంరక్షణ, సంక్షేమ కార్యదర్శులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సిబ్బందికి అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అనకాపల్లి మునిసిపల్ జోనల్ కమిషనర్ ఎస్.వెంకట రమణ, అనకాపల్లి ఐసిడిఎస్ సిడిపిఓ పి.ప్రభావతిలు అధ్యక్షత వహించారు. గొండు సీతారాం మాట్లాడుతూ రాష్ట్రంలో బాల్య వివాహాల నిర్మూలనకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం,రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ లు సంయుక్తంగా ప్రత్యక్ష పోరు సలుపుతున్నట్లు తెలిపారు. ఈ పోరులో భాగంగా వార్డు,గ్రామ,మండల స్థాయి ప్రజా ప్రతినిధులకు చట్టంపై పూర్తి అవగాహన కల్పిస్తూ బాల్య వివాహాలు జరిగితే వాటికి హాజరు కాకుండా ఉండడమే మేలు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐసిడిఎస్ పి. డి కె.అనంత లక్ష్మీ, అనకాపల్లి మండల తహశీల్దార్ పి.వి.ఎల్.ఎన్.గంగాధర్, జోనల్ కమిషనర్ ఎస్.వెంకటరమణ, 81వ వార్డు కార్పొరేటర్ పీలా లక్ష్మీ సౌజన్య, మండల విద్యాశాఖాధికారి ఎస్.కోటేశ్వరరావు, దిశ పోలీసు స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ కే.సావిత్రి, అనకాపల్లి టౌన్ పోలీసు స్టేషన్ ఏఎస్ఐ ఎన్.మణి కుమారి తదితరులు పాల్గొన్నారు.

బీమా నగదు అందజేత

విశాలాంధ్ర - చింతపల్లి: మండలంలోని పంచాయతీకి చెందిన కప్పు గొంది, రాళ్ల గెడ్డ కొత్తూరు గ్రామాలలో ఇటీవల మరణించిన పాంగి చిన్నయ్య, వంతల నారాయణరావుల కుటుంబాల నామినిలైన శాంతి కుమారి, వంతల చంద్రమ్మలకు సంబంధించి రెండు గ్రామాలలో బీమా తక్షణ సహాయం కింద పదివేల రూపాయల చొప్పున నగదును సర్పంచ్ కొర్ర రమేష్ నాయుడు ఆ పంచాయతీ కార్యదర్శి చిన్నం నాయుడుతో కలిసి మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, వాలంటీర్స్ కొర్ర రమేష్, వంతల గణేష్, వంతల జానూ, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆధార్, మీ సేవ కేంద్రాలలో ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర - చింతపల్లి: మండలంలో ఆధార్ కేంద్రం, మీ సేవ కేంద్రాల్లో అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అల్లూరి జిల్లా చింతపల్లి మండలంలోని వివిధ మీ సేవ, ఆధార్ నమోదు కేంద్రాలను అల్లూరి జిల్లా డివిజనల్ స్థాయి అభివృద్ధి అధికారిణి శాంతాలక్ష్మి, సిబ్బంది శాస్త్రి తదితరులు తనిఖీ చేశారు. మండలంలోని వివిధ మీ సేవ, ఆధార్ కేంద్రాలలో రికార్డుల నిర్వహణ, ప్రభుత్వ బోర్డుల ప్రదర్శన తదితర అంశాలపై అధికారులు తనిఖీ నిర్వహించారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

విశాలాంధ్ర- గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ 92వ వార్డు వెంకటాపురం, రైతు బజార్ ఆటో స్టాండ్ డ్రైవర్లు వాహన మిత్ర పథకంలో భాగంగా లబ్ధిదారులకు 10,000/-రూపాయలు అకౌంట్లో పడిన సందర్బంగా జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో 91వ వార్డు అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసరావు, కంపర కోటేశ్వరరావు, బండారు నాగేశ్వరరావు, కంపర రామకృష్ణ, బండారు శ్రీనివాసరావు, దాని యేలు, ఉరుకూటి శ్రీను, దవల మోహన్, బలిరెడ్డి శ్రీను, గొడ్డు నాగరాజు, రాము, సురేష్, మనోహర్, నాగరాజు, ఆటో డ్రైవర్లు, గోపి, బాలు, వెంకటరమణ, కోటి, ఈశ్వరరావు, పి వెంకట్, అశోక్, కే కోటి పాల్గొన్నారు.

సీఎం జగన్ ఏం చేశారని విశాఖకు వస్తున్నారు

విశాలాంధ్ర - భీమిలి: విధ్వంసాలు తప్ప నిర్మించడం చేతకాని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఇంకా విశాఖలో ఏమి మిగిలిందని ఇక్కడనుండే పాలన అంటూ స్థానిక ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు ప్రశ్నించారు. దసరా నుండి విశాఖ నుండే పాలన అంటూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో గంటా నూకరాజు స్పందించారు. ఈ నాలుగున్నరేళ్లలో విశాఖకు ఏమి చేశారో చెప్పాలని అన్నారు. విశాఖ జిల్లాను వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాత సర్వనాశనం చేశారని అన్నారు. నాలుగున్నరేళ్లు నిద్రపోయి మరో మూడు నెలల్లో ఎన్నికల ప్రకటన వస్తుందన్న సమాచారంతో జిల్లా వాసులను ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రజలను మభ్యపెట్టేందుకు విశాఖ నుండే పాలన అంటూ కొత్త నాటకానికి తెరతీశారని అన్నారు.

కొత్తపాలెంలో ప్రభుత్వ ఇసుక డిపో ఏర్పాటు

విశాలాంధ్ర - మాకవరపాలెం : మండలం కొత్తపాలెం గ్రామంలో ప్రభుత్వ ఇసుక డిపోను ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు నర్సీపట్నం మండలం గబ్బాడ వద్ద ఉన్న ఇసుక డిపో వద్దకు వెళ్లి జగనన్న కాలనీ లబ్ధిదారులు ఇసుక తీసుకోవలసి వచ్చేది. ఈ నేపథ్యంలో మండలంలో లబ్ధిదారుల ఇబ్బందులను గుర్తించి గృహ నిర్మాణ శాఖా అధికారులు సూచనతో కొత్తపాలెంలో డిపో ప్రారంభించారు.

కళా హాస్పిటల్‌లో మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, కాచి వడపోసిన నీటిని త్రాగాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కళా హాస్పిటల్ అధినేత డాక్టర్ పైడి కళా వెంకట రమణమూర్తి అన్నారు. మంగళవారం నగరంలోని ప్రముఖ వైద్యాలయం కళా హాస్పిటల్, రోటరీ బ్లడ్ బ్యాంక్ సంయుక్తంగా కళా హాస్పిటల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా కళా హాస్పిటల్ అధినేతలు డాక్టర్ పైడి వెంకటరమణమూర్తి, డాక్టర్ కళావతి మాట్లాడుతూ వాతావరణంలో మార్పుల వలన సీజనల్ వ్యాధులు అధికంగా ఉండడంతో నగరంలో రక్త నిల్వల కొరత ఉందని అన్నారు. ఈ తరుణంలో యువత రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కళా హాస్పిటల్ డాక్టర్లు డాక్టర్ వెంకట రమణమూర్తి, మిత్రబృందం, రోటరీ బ్లడ్ బ్యాంక్ చైర్మన్, సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

విశాలాంధ్ర - పాయకరావుపేట: ప్రభుత్వ పాఠశాలలో శ్లాబు రాయి పడి మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఎంపీటీసీ మల్లవురెడ్డి రమాకుమారి, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పెదిరెడ్డి నాగ వెంకట రమణ, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు డిప్యూటీ తహశీల్దార్ కె.నూకరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందిస్తామని ఎటువంటి హామీ ఇవ్వలేదన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.రమణ, ఎస్.రమణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఫణీంద్ర కుమార్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కొండిబలో గ్రామసభ

విశాలాంధ్ర - అనంతగిరి: మండలంలోని కొండిబ పంచాయతీలో మంగళవారం పంచాయతీ సర్పంచ్ పంచాడి వున్నమ్మ ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామసభ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు కోసం క్లుప్తంగా వివరించి గ్రామాల్లో నెలకొన్న సమ స్యలపై గ్రామస్తులతో చర్చించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వార్షిక ప్రణాళిక రూపొందించి, పనులు గుర్తించి వాటికి తీర్మానం చేసుకున్నారు. కొండపోడు పట్టా కలిగిన ప్రతి కుటుంబానికి ఉపాధి హామీ పథకంలో భాగంగా 150 రోజులు పని దినాలు కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీలు నక్క రవికుమార్, కోర్ర దామోదర్, గ్రామ పెద్ద గుజ్జల మధుసూదన్, పడాల పోతురాజు, దురియ సుబ్బారావు, వార్డు మెంబర్లు కొంతేరి శ్యాము, గుబాయి కన్నమ్మ, గుజ్జల కృష్ణమూర్తి నాయుడు, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ ప్రేమ్చంద్, ఫీల్డ్ అసిస్టెంట్లు భవాని శంకర్, లవకుశ, నేచర్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు రామ్మూరి పాల్గొన్నారు.

వీఎమ్మార్డీఏ ల్యాండ్ పూలింగ్ బాధిత రైతులకు న్యాయం చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: వీఎమ్మార్డీఏ ల్యాండ్ పూలింగ్ బాధిత రైతులకు న్యాయం చేయాలని రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కోన మోహన్‌రావు డిమాండ్ చేశారు. మండలంలోని కుంచంగిలోని వీఎమ్మార్డీఏ లేఅవుట్‌లో గత 18 రోజులుగా నిరసన తెలుపుతున్న "ల్యాండ్ పూలింగ్ బాధిత రైతుల పోరాట దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వీఎమ్మార్డీఏ ల్యాండ్ పూలింగ్ పేరుతో అనకాపల్లి జిల్లాలో 12 గ్రామాల్లో 1225 ఎకరాలు డి-పట్టా, కొండ పోరంబోకు భూములను సమీకరించి గిరిజన, దళిత, రైతు కూలీ, పేద ప్రజల పొట్ట కొట్టిందని, గత నాలుగేళ్లుగా జీవనోపాధిని దెబ్బ తీసి తీవ్ర నిర్లక్ష్యానికి గురిచేసిందని, కనీసం ప్రభుత్వం రైతులతో చేసుకున్న జీవో నెంబర్-72 ఒప్పందం ప్రకారం రైతులకు కేటాయించిన రెసిడెన్షియల్ ప్లాట్లను రిజిస్టర్ చేసి, డెవలప్ చేసి ఇవ్వడానికి కూడా కాలయాపన చేస్తుందని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వ, ప్రజా ప్రతినిధుల, అధికారుల మోసకారితనాన్ని ఎండగట్టి రైతాంగమంతా ఐక్యంగా పోరాడి తమ డిమాండ్ల ను సాధించుకోవాలన్నారు. సంఘీభావం తెలిపిన వారిలో జిల్లా కమిటీ బేరా జగదీశ్వరరావు, మరిసా సతీష్ ఉన్నారు. నిరసన శిబిరంలో 'ల్యాండ్ పూలింగ్ బాధితుల కమిటీ' నాయకులు కుమార్, కొండబాబు, ఈశ్వరరావు కూంద్రం, కుంచంగి,రొంగలివాని పాలెం రైతులు ఉన్నారు.

ప్రపంచ అగ్రశ్రేణి పరిశోధకులలో 12 మంది ఎల్వీపిఐఐ శాస్త్రవేత్తలు

విశాలాంధ్ర - విశాఖ సిటీ: స్టాన్ఫర్డ్ విశ్వవిద్యాలయం నిర్వహించిన ఒక అధ్యయనంలో ప్రపంచంలోని 2 శాతం అగ్రశ్రేణి పరిశోధకులలో ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్వీపిఐఐ) లోని ప్రముఖ శాస్త్రవేత్తలు పన్నెండుమంది పేర్కొనబడ్డారు. ఈ విశిష్ట శాస్త్రవేత్తలుగా డా గుళ్ళపల్లి ఎన్ రావు, ప్రొఫెసర్ డి బాలసుబ్రమణియన్, డా సావిత్రి కర్మ, ప్రొఫెసర్ జిల్ కీవ, డా ప్రశాంత్ గర్గ్, ప్రొఫెసర్/డా మొహమ్మద్ జావేద్ ఆలీ, డా అనిల్ కె మండల్, డా. స్వాతి కలికి, డా రోహిత్ ఖన్నా, డా తారాప్రసాద్ దాస్, డా సయన్ టసు, డా రాజ నారాయణన్ ఉన్నారు. వీరితోపాటు అదనంగా, పరిశోధనా విభాగంలో డైరెక్టర్ ఎమెరిటస్ డా శివాజీ సిసింత మైక్రోబయాలజీ రంగంలో గుర్తించబడ్డారు. "రోగికి ప్రథమ స్థానం ఇవ్వడం మరియు అత్యున్నత నైతిక ప్రమాణాలను కొనసాగిస్తూ ఐక్యత మరియు కలసికట్టుతనం అని మౌలిక విలువలపై ఎల్వీపిఐఐలో పరిశోధన ఆధారపడి సంస్థ ప్రతినిధి చెప్పారు.

వినియోగదారుల చట్టంపై అవగాహన అవసరం

విశాలాంధ్ర - పెదబయలు: మండల కేంద్రంలో గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల 1లో పాఠశాల విద్యార్థులతో నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిదిద్దవలసిన యువత మీరని మండల వినియోగదారుల అధ్యక్షులు శివ ప్రసాద్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల రక్షణ చట్టంపై విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. విద్యార్థుల దశ నుండే వినియోగదారుల హక్కులను తెలుసుకోవాలని అన్నారు. చట్టం ద్వారా కల్పించిన హక్కుల సేవలను పొందేటప్పుడు గ్యారెంటీ వారంటీ వస్తువులకు రసీదు విధిగా తీసుకోవాలని అన్నారు. మనము ఉపయోగించే వస్తువులకు ఐఎస్ఐ మార్కు కలిగి ఉండాలని, అలాగే ఏ వస్తువునైనా నాణ్యతతో పాటు గడువు తేదీలను తప్పక చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చెట్టి నారాయణ, ఓ సదానందం, పి అప్పారావు, కే గంగమ్మ, పి మహేశ్వరీ, మండల వినియోగదారుల సంఘ సభ్యులు కే.కొండబాబు, సతీష్ కుమార్, పుల్లన్న, గోవర్ధన్ విద్యార్థినిలు పాల్గొన్నారు.

చంద్రబాబును విడుదల చేయాలి

విశాలాంధ్ర - గోపాలపట్నం: చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తూ జిల్లా వ్యాప్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరసనలు, దీక్షలను కొనసాగిస్తున్నారు. 92వ వార్డు టిడిపి ప్రధాన కార్యదర్శి కంపర ఆనంద్ ఆధ్వర్యంలో చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని , జైలు నుంచి త్వరగా విడుదల కావాలని కోరుతూ పూజలు నిర్వహించారు. టీడీపీ పార్లమెంటరీ నియోజకవర్గం ఉపాధ్యక్షులు నందవరపు సోములు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఏ మచ్చలేని పొలిటికల్ లెజెండ్రీ అని అన్నారు. కార్యక్రమంలో 89వ వార్డు టిడిపి అధ్యక్షులు బొడ్డేటి విజయ్ కుమార్, యూనిట్ ఇన్చార్జి సాలావు పైడిరాజు, బూత్ కన్వీనర్స్ ఇ.తాతబాబు, నూనెల రామారావు, అండిబోయిన శ్రీనివాస్, గొల్లవిల్లి వెంకట్రావు, ఉరుకుటి రాజేష్, గొల్లవిల్లి ఈశ్వరరావు, గవ్వ భాస్కర్, హేమంత్ వర్మ, చింతాడ పద్మావతి, ధనలక్ష్మి, సుగుణ పాల్గొన్నారు.

ఆనందపురం: నారా చంద్రబాబునాయుడు నిర్దోషిగా బయటకు రావాలని కోరుకుంటూ ఆనందపురం మండలంలో రామాలయ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ కోరాడ రాజబాబు, విశాఖ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మీసాల సత్యనారాయణ, సీనియర్ నాయకులు శ్రీనాథ నారాయణరావు, నియోజకవర్గం వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు కొట్యాడ రెడ్డి బాబు, ఎంపీటీసీ రమాదేవి , కర్రోతి సత్యనారాయణ, సత్యమూర్తి, లక్ష్మణ్ మూర్తి, బంటుపల్లి వెంకట్రావు, అప్పారావు, చిన్ని రాజేష్ కుమార్, లంకలపల్లి నరసింహమూర్తి పాల్గొన్నారు.

పెదగంట్యాడ: చంద్రబాబు నాయుడు ఆరోగ్యంగా ఉండాలని, ప్రభుత్వం దురుద్దేశంతో అతనిపై పెట్టిన తప్పుడు కేసుల నుండి త్వరగా విముక్తి కావాలని కోరుకుంటూ పెద గంట్యాడ టీడీపీ ఆధ్వర్యంలో అరుణా దియేటర్ వద్ద నున్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేయించి ఆయన చెంత పొర్లు దండాలు పెట్టి ప్రార్థించడం జరిగింది. ఈ కార్యక్రమంనకు అతిథులుగా విచ్చేసిన 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి, విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ అధికార దుర్వినియోగం చేసి జాతీయ స్థాయిలో ప్రముఖ నాయకుడిగా వెలుగొందుతున్న ఒక లెజెండరీ వ్యక్తిని ఇలా చెయ్యడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో 75వ వార్డు టిడిపి అధ్యక్ష కార్యదర్శులు నమ్మి అప్పారావు, దొమ్మేటి పెరుమాళ్, తెలుగు యువత నాయకులు మొల్లి పెంటి రాజు, లీగల్ సెల్ నాయకులు బస అప్పల రెడ్డి, జిల్లా నాయకులు పెద్దాడ సోము నాయుడు, శ్రీమునిరీ

శ్రీనివాస రావు, ములకలపల్లి పెంటయ్య, టేకేటి అప్పారావు, ఉరుకుటి వెంకటరావు, అక్తర్ రమణ, మొల్లి రమణ, కాకినాడ అప్పల రాజు, ఏళ్లంకీ రమణ, దొమ్మేటి నాగరాజు, బత్తిన పెంటయ్య, నమ్మి సింహాద్రి, దొమ్మేటి సోము నాయుడు పాల్గొన్నారు.

మునగపాక: మునగపాక మండల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో మునగపాక గ్రామంలో నారా చంద్రబాబు అక్రమ అరెస్ట్ నుండి నిర్దోషిగా బయటకు రావాలని స్థానిక భీమలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, ఎలమంచిలి నియోజకవర్గం ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ధూళి రంగనా యకులు, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి దాడి ముసలి నాయుడు, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి భీమరశెట్టి శ్రీనివాసరావు, నియోజక వర్గ తెలుగు యువత అధ్యక్షులు పెంటకోట విజయ, గ్రామ శాఖ అధ్యక్షుడు దాడి శివ, మేరుగు బాపు నాయుడు, ఎంపీటీసీ నీరుకొండ నర్సింగరావు, టి ఎన్ టి యు సి నాయుకులు పొనమళ్ళ కొండబాబు, రేబాక మాలతి, బొడ్డేడ ప్రసాద్, ఎంవిఆర్ నాయుడు, బొడ్డేడ రాము, చదరం భాస్కర్ రావు, జెకె బ్రదర్స్ యూనిట్ ఇంచార్జిలు నర్సింగరావు, పరదేసిరావు, బొడ్డేడ మహేష్, దాడి భీమ నాయుడు, మల్లేషు, ఎల్ఐసి రమణబాబు, పూనర్ల సత్యనారాయణ, ఆడారి లక్ష్మణరావు, సూరిశెట్టి దురుగునాయుడు, పెంటకోట శ్రీరామ్ మూర్తి, కే శంకర, ఎదురు రాము, కె శంకర్, భీముని తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో మెరుగైన వైద్య సేవలు

విశాలాంధ్ర - చోడవరం: చోడవరం జి స్ట్రీట్ వార్డు మూడవ వార్డు (యల్లవీధి) సచివాలయం పరిధిలో మండల పరిషత్ పాఠశాలలో గవరవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ప్రదీప్, మేఘన, మంజూష ఆధ్వర్యంలో గీతం వైద్య కళాశాల వైద్యులు మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. చోడవరం సర్పంచ్ బండి నూకాలమ్మ శ్రీనివాస్ అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని ఎంపీపీ గాడి కాసమ్మ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డీ చైతన్య, కార్యదర్శి నారాయ ణరావు, ఎంపీటీసీ సభ్యురాలు పొట్నూరు అరుణ, వార్డు మెంబర్ ఓరుగంటి నాగమణి, నెహ్రూ బాబు, ప్రముఖ వైద్యులు బండారు సత్యనారాయణ, అందే లక్ష్మి, బగ్గ శ్యామల తదితరులు పాల్గొన్నారు.

ఆనందపురం: పేద ప్రజలకు ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో ప్రతి పేదవారికి సంపూర్ణ వైద్యం అందించడం ముఖ్యమని ఆరోగ్య సురక్ష ప్రత్యేక అధికారి పద్మ తెలిపారు. ఆనందపురం మండలంలో వేములవలస బీపీ

కల్లాలు ఉమ్మడి సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మంగళవారం ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా భీమిలి ఇంచార్జ్ మహేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు 500 మందికి తనిఖీలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అడపా లవరాజు, పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం, జడ్పిటిసి కోరాడ వెంకటరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు, వైస్ ఎంపీపీలు పాండ్రంకి శ్రీను, బొట్ల రామకృష్ణ, ఎంపీటీసీ కోరాడ సూర్యకుమారి, రాంబాబు, కోరాడ అప్పలస్వామి నాయుడు, సర్పంచులు లంక కొండమ్మ, కోన పైడిరాజు, డాక్టర్లు గంగు నాయుడు, సురేష్, భాను, సాంబమూర్తి, అంగన్వాడి కార్యకర్తలు ఆదిలక్ష్మి, జయ, నదియా, కామాక్షి పాల్గొన్నారు.

వి.ఆర్.పురం: జగనన్న ఆరోగ్య సురక్ష అందరూ సద్వినియోగ పరచుకోవాలని వైయస్సార్సీపి మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు పేర్కొన్నారు.

మండలంలోని రామవరం గ్రామ సచివాలయ ఆవరణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కష్టాలు, ప్రాణం విలువ తెలిసిన ముఖ్యమంత్రి అని అందుకే రాష్ట్రంలో ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని ప్రజలకు వాలంటరీ ద్వారా సంక్షేమ పథకాలు ఎలా అయితే ఇంటింటికి తిరిగి ఇస్తున్నామో వైద్యం కూడా అలానే ఇంటి ముందుకు వెళ్లి అందించాలన్న గొప్ప సంకల్పంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. రేఖపల్లి పి హెచ్ సి డాక్టర్ ధనలక్ష్మి ఈ క్యాంపులో ఉండి చికిత్సలు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టి ఎస్సిఅండ్ మానిటరింగ్ డివిజన్ కమిషన్ సభ్యులు చిక్కాల బాలు, జె సి ఎస్ బొడ్డు సత్యనారాయణ, రేఖపల్లి ఎం పి టి సి బంధం విజయలక్ష్మి, పిట్టా రామారావు, సచివాలయ సిబ్బంది, కన్వీనర్లు సోడి రాజబాబు, మాడి ముత్యాలరావు, తదితరులు పాల్గొన్నారు.

గాజువాక రెస్టారెంట్ ఘటనపై ఆరా

విశాలాంధ్ర - మల్కాపురం: 58వ వార్డు ములగాడ ప్రాంతానికి చెందిన సుమారు 14 మంది గాజువాకలోని ఒక రెస్టారెంట్లో కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురయ్యారు. ఈ నేపథ్యంలో వార్డు కార్పొరేటర్ గులిగిందల లావణ్య, వార్డు అధ్యక్షులు గులిగిందల కృష్ణ సెయింట్ ఆన్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను మంగళవారం పరామర్శించారు. ఎమ్మార్వో వీరభద్ర రావు, సీఐ జీడి బాబు బాధితులను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు ఆడారి ఆనంద్ కుమార్ వైద్య, ఆరోగ్య, రెవెన్యూ, శానిటేషన్ సిబ్బందిని అప్రమత్తం చేశారు. తీవ్ర అస్వస్థతకు గురైన నలుగురిని కేజీహెచ్‌కు తరలించాలని అధికారులు సూచించగా బాధిత కుటుంబ సభ్యులు అంగీకరించని నేపథ్యంలో ఆడారి ఆనంద్ కుమార్ తన సొంత నిధులతో కిమ్స్ ఐకాన్ హాస్పిటల్‌కి తరలించారు.

కోస్టా కాఫీ 150వ స్టోర్ ఢిల్లీలో ఏర్పాటు

విశాలాంధ్ర - విశాఖ సిటీ: కోస్టా కాఫీ, భారతదేశంలోని వాణిజ్య పానీయాల వర్గాలలో కోకా-కోలా యొక్క ప్రముఖ కాఫీ బ్రాండ్, భారతదేశంలో తన 150వ స్టోర్‌ను న్యూ ఢిల్లీలోని రాజౌరీ గార్డెన్‌లో ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ విజయం కోస్టా కాఫీ తన ఉనికిని విస్తరించడంలో, దేశవ్యాప్తంగా ఉన్న ఔత్సాహికులకు అసాధారణమైన కాఫీ అనుభవాలను అందించడంలో దాని తిరుగులేని నిబద్ధతకు నిదర్శనం అని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. కోస్టా కాఫీ 2005లో భారత మార్కెట్‌లోకి ప్రవేశించి, న్యూఢిల్లీలోని కన్నాట్ ప్లేస్‌లో తన ప్రారంభ కేఫ్‌ను ప్రారంభించింది, ఇది భారతదేశంలో తన ప్రయాణానికి నాంది పలికిందన్నారు.

అల్యూమినియం ఫాయిల్ తయారీతో ఎస్ఈఎల్ టైగర్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: విశిష్టమైన ఎస్-ఈ-ఎల్ టైగర్ టీఎంటీ రీ-బార్స్ ఉత్పత్తిదారు, విక్రేత శ్యామ్ మెటాలిక్స్ అండ్ ఎనర్జీ లిమిటెడ్, లిథియం-అయాన్ సెల్స్‌లో కీలక భాగంగా నిలిచే బ్యాటరీ-గ్రేడ్ అల్యూమినియం ఫాయిల్ తయారీతో ఇంధన స్టోరేజీ రంగంలోకి ప్రవేశించినట్లు ప్రకటించింది. కోల్‌కతా కేంద్రంగా పనిచేస్తూ ఇంటిగ్రేటెడ్ మెటల్ ప్రొడక్షన్‌లో అగ్రభాగాన నిలుస్తున్న శ్యామ్ మెటాలిక్స్, బ్యాటరీ ఇంధన స్టోరేజీ రంగంలో భారత ప్రభుత్వం నినాదం ఆత్మనిర్భర్ భారత్ ఆలోచనల్లో దేశీయంగా కీలక భాగస్వామిగా నిలవబోతోంది.

గుంటసీమలో నేడు గడప గడపకు

విశాలాంధ్ర - డుంబ్రిగూడ: మండలంలోని గుంటసీమ పంచాయతీలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిక్కుడు మల్లేశ్వరరావు తెలిపారు. ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల ద్వారా నేరుగా అడిగి తెలుసుకునేందుకు అరకు ఎమ్మెల్యే శెట్టి పాల్గుణ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటున్నారని మల్లేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నేడు జగనన్నకు చెబుదాం

విశాలాంధ్ర - భీమిలి: ప్రజా సమస్యల పరిష్కారము కొరకు ఏర్పాటు చేసిన జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమము బుధవారం ఉదయం గం.10.00 ల నుండి మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరం, భీమునిపట్నం నందు నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి తెలిపారు. జిల్లా స్థాయి అధికార్లు, మండల స్థాయి అధికార్లు పాల్గొని ప్రజా సమస్యలపై వచ్చు అర్జీలను పరిశీలించి, తగు విధముగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమమును ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఘనంగా పోస్టల్ దినోత్సవం



విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలోని దార్లపూడి జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో పోస్టల్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మంగళ వారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యురాలు రమణశ్రీ మాట్లాడుతూ తపాలా శాఖ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అనేక సేవలు అందించడం జరిగిందని అన్నారు. పూర్వం ఉత్తరాలపైనే ప్రజల ఆధారపడి ఉండాలని ఇప్పుడు పెరిగిన టెక్నాలజీ వల్ల మర్చిపోవడం జరుగుతుందని మర్చిపోకుండా తపాల శాఖ సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎస్.రాయవరం విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర - యస్. రాయవరం : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి విశాఖ జిల్లా స్థాయిలో జరిగిన ఆటలు పోటీలో ఎస్. రాయవరం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు కే శ్రీను తెలిపారు. అండర్-17 బాలురు విభాగంలో సెపక్ తక్రా ఆట లో పాఠశాలకు చెందిన కొల్నాటి పణీంద్ర ఎంపికైనట్లు తెలిపారు. ఈ ఎంపిక పట్ల ప్రధానోపాధ్యాయుడు ఎం. ఎస్ సత్యనారాయణ ఉపాధ్యాయులు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

జనం లేని దగ్గర బోరింగ్.....!

జీవీఎంసీ నిధులు దుర్వినియోగం చోద్యం చూస్తున్న జీవీఎంసీ సిబ్బంది

విశాలాంధ్ర - మధువాడ : జీవీఎంసీ 5వ వార్డ్ పరిధి వైయస్సార్ కాలనీలో ప్రజా అవసరాలకు విరుద్ధంగా పేదల దాహార్తిని తీర్చాల్సిన జీవీఎంసీ నూతనంగా వేస్తున్న బోరు బావిని మాజీ కార్పొరేటర్ సిఫార్సు మేరకు ప్రార్థన స్థలాల దగ్గర, జన సంచారం లేని కోర్టు కేసులలో ఉన్న..వివాదాస్పద స్థలాలలో వ్యక్తిగత స్వార్థాల కోసం వేయడం విడ్డూరంగా ఉందని స్థానిక ప్రజలు ఎద్దేవా చేస్తున్నారు. దీనిపై జీవీఎంసీ అధికారులు స్పందించాల్సి ఉంది.

పేదలందరికీ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయండి

గృహ నిర్మాణ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: పేదలందరికీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న గృహాలను త్వరిత గతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందించేలా చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్ అధికారులను, సంబంధిత కాంట్రాక్టర్ల ను ఆదేశించారు. మంగళవారం ఆయన ఆనందపురం మండలం, గిరిజాల-2, 3 తంగిడిబిల్లి లే-అవుట్‌లోని ఇళ్ళ నిర్మాణాలను స్పెషల్ సెక్రటరీ బి.ఎండి.దివాన్ మైదీన్. జీవిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా స్పెషల్ చీఫ్ సెక్రటరీ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పేదల గృహాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలన్నారు. ప్రతి లబ్ధిదారుడు తమ ఇల్లు పురోగతిని తెలుసుకునే విధంగా వారికి అవగాహన కల్పించి వారి వారి ఇళ్ళను సందర్శించుకునేలా సౌలభ్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు. అక్కడే తయారు చేస్తున్న ఇండ్ల నిర్మాణానికి ఉపయోగించే సిమెంట్ ఇటుకుల తయారీ, ప్లాంట్ ను, ఇటుకల నాణ్యతను పరిశీలించారు. ముఖ్యంగా లబ్ధిదారునికి ఇంటి యొక్క జియో ట్యాగింగ్, విద్యుత్ మీటరు పనులు త్వరతిగతిన పూర్తి చేయాలని, ప్రధానంగా రోడ్లు, విద్యుత్తు, తాగునీరు లాంటి మౌలిక వసతులు కల్పించడంతోపాటు లబ్ధిదారుడు ఆయా ప్రాంతంలో నివాసం ఉండే విధంగా అనుకూలమైన వాతావరణం కల్పించాలని అన్నారు. ప్రభుత్వం ఎంతో విలువైన భూమితో పాటు ఇండ్లును నిర్మించి ఇస్తుందని దీనిని ప్రతి లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఈ పర్యటనలో హౌసింగ్ కార్పొరేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్, జీవిఎంసి ప్రధాన ఇంజనీర్ రవి కృష్ణ రాజు, ప్రాజెక్ట్ డైరెక్టర్ (యుసిడి) పాపు నాయుడు, వి.ఎం.ఆర్.డి.ఎ. కార్య నిర్వాహక ఇంజనీర్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: అనకాపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకు స్థాపన చేయడమే కాకుండా ఆయా పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవాలు కూడా చేస్తున్నామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. కుంచంగి గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా 25 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సచివాలయ భవనాన్ని మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. అలాగే రూ.21.80 లక్షల ఖర్చుతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని, రూ.20.80 లక్షల అంచనా విలువతో నిర్మించిన వైఎస్సార్ వెల్నెస్ సెంటర్ భవనాన్ని ఆయన ప్రారంభించారు. వెంకుపాలెం గ్రామంలో 25.00 లక్షల అంచనా విలువతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనం, రూ.21.80 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన రైతు భరోసా కేంద్ర భవనాలను ప్రారంభించారు. ఆ కార్యక్రమాల్లో ఎంపీపీ గొర్లి సూరిబాబు, దిలీప్ కుమార్, వెంకుపాలెం సర్పంచ్ రాపేటి నాగేశ్వరరావు, ఎంపీటీసీ రాపేటి వెంకటేష్, సుందరయ్య పేట వైస్ ప్రెసిడెంట్ బాధపు హరికృష్ణ, ఆడారి సూరి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

పద్మనాభం పాపును పరామర్శించిన ఏఎంసీ

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: ఇటీవల పద్మనాభం మండలంలో కోళ్ళు దొంగతనం కేసులు అరెస్టు అయ్యి పోలీసులు థర్డ్ డిగ్రీ వల్ల కాళ్లు విరిగిన బాధితుడు పాపును అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ(ఏఎంసీ)కార్యవర్గం పరామర్శించింది. పద్మనాభం మండలం బాందెవపురంలో గ్రామస్తులతో వీరు సమావేశమయ్యారు. పోలీసులు కాళ్లు విరుగుడంతో బాధితుడు కదలలేని పరిస్థితుల్లో మంచానికి పరిమితం అయ్యాడు. దీంతో ఏఎంసి బృందం ఆ గ్రామానికి వెళ్ళి బాధితుడ్ని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సహాయం అందించారు. ఈ సందర్భంగా బాధితునికి పది వేలు రూపాయలు నగదు , మూడు బస్తాల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. ఏఎంసీ అధ్యక్ష కార్యదర్శులు బొడ్డు కళ్యాణరావు,జేవి.ప్రభాకర రావు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అండగా వుంటామని తెలిపారు. ప్రభుత్వం తరపున ఎటువంటి సహాయం అందలేదని చెప్పారు. సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారు బాధితుడ్ని అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. పోలీసుల చర్యల వల్ల పాపు ఏ పని చేయలేని పరిస్థితిలో కుటుంబానికి భారంగా మారాడు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ కార్యవర్గ సభ్యులు పతివాడ రాంబాబు, చంటి తదితరులు పాల్గొన్నారు.

పంట పొలాల పరిశీలన

విశాలాంధ్ర - ఆనందపురం: ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి పంట నమోదు తనిఖీలో భాగంగా జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్ గొట్టిపల్లి గ్రామం వరి పంట పొలాలను సందర్శించారు. రైతులు వేసిన పంట వివరాలు రకాలు గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ పంట నమోదు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కె.అప్పలస్వామి, సహాయ వ్యవసాయ సంచాలకులు బి.విజయ్ ప్రసాద్, రెవెన్యూ డివిజనల్ అధికారి భాస్కర్ రెడ్డి, తహశీల్దార్ లోకవరపు రామారావు, మండల వ్యవసాయ అధికారిణి సి.హెచ్.సంధ్య రత్న ప్రభ, స్థానిక వి.ఏ.ఏ లు, చందక, గొట్టిపల్లి రైతులు తదితరులు పాల్గొన్నారు.

టూరిజం కార్మికుల యూనియన్ సమ్మె నోటీసు

విశాలాంధ్ర - అనంతగిరి: అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో ఉన్న ఏపి.టి.డి.సి.లోని వివిధ కేటగిరిలో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 22వ తేదీ తరువాత సమ్మె చేపట్టనున్నట్టు టూరిజం కార్మికులు పేర్కొన్నారు. ఈ మేరకు డివిజనల్ మేనేజర్‌కు సమ్మె నోటీసును అందజేశారు. టూరిజం కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని, హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలని తదితర డిమాండ్లతో సమ్మె చేపట్టనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు పి.గంగరాజు, జిల్లా అధ్యక్షుడు ఆర్.ఆర్.వి.నరసింహం, కార్యదర్శి వి. అంజలిరావు, బాబురావు, ఒనది, ధర్మ, సోమేష్, రాము పాల్గొన్నారు.

వసతి గృహాలు పరిశుభ్రంగా ఉంచాలి

విశాలాంధ్ర - అనంతగిరి: గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహాలను పరిశుభ్రంగా కార్పొరేట్ భవనాలకు దీటుగా ఉంచాలని గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు మురళి అన్నారు మండలంలో పర్యటించిన ఆయన బాలికల రెండు పాఠశాలను సందర్శించారు ఈ సందర్భంగా దుర్గంధం రావడంతో ఈ విధంగానే ఉంటాయని ముందే ఊహించానని ఇకముందు ఇలా ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు విద్యార్థులతో మాట్లాడి వారి ప్రమాణాలను పరీక్షించారు పదవ తరగతి విద్యార్థినిలు ఆంగ్లము లెక్కలు విషయంలో వెనుకబడి ఉండటం గమనించినాయన పదో తరగతి విద్యార్థులు ఏ విధంగా ఉంటే ఎలా అని ప్రశ్నించారు ముఖ్యంగా పూర్తిస్థాయిలో ఉపాధ్యాయుల నుండి విద్యార్థులు విద్యా ప్రమాణాలు ఈ విధంగా ఉండటం దారుణమని తక్షణమే మెరుగు పడుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు ఎప్పటికప్పుడు వసతి గృహాన్ని సందర్శించి నివేదికను అందించాలని డీడికి సూచించారు ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో అభిషేక్ డిడి కొండలరావు జి సి డి ఎం సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర విద్యారంగానికి ఆదర్శంగా ఏయూ

విశాలాంధ్ర - విశాఖ సిటీ: రాష్ట్రంలో ఉన్నత విద్యకు దిక్సూచిగా, విద్యారంగానికి మార్గదర్శింగా ఆంధ్రవిశ్వ విద్యాలయం నిలుస్తోందని

రాష్ట్ర విద్య శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. మంగళవారం విజయవాడలో ఉన్నతవిద్యశాఖ నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జాతీయ స్థాయిలో కేంద్ర విద్య శాఖ ప్రకటించే ఎన్ఐఆర్ఎఫ్ ర్యాకింగ్ రాష్ట్రంలో ఏయూ నాలుగు విభాగాలలో అత్యుత్తమ స్థానాలలో నిలవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఓవరాల్ విభాగంలో ఏయూ, కళాశాలల విభాగంలో ఫార్మసీ, ఇంజనీరింగ్ కళాశాలలు, స్టార్టప్ ఇంక్యుబేషన్ రంగాలలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తు నాలుగు ప్రశంసా జ్ఞాపికలను అందజేశారు. రాష్ట్ర విద్య శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చేతుల మీదుగా ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం. జేమ్స్ స్టీఫెన్ జ్ఞాపికలను స్వీకరించారు. కార్యక్రమంలో ఉన్నత విద్య మండలి చైర్మన్ ఆచార్య కె. హేమచంద్రా రెడ్డి, ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి. శశిభూషణ రావు తదితరులు పాల్గొన్నారు.

పేదల ప్రజల ఆరోగ్యం కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర - హుకుంపేట: పేద ప్రజల ఆరోగ్యం కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష ప్రవేశపెట్టినట్టు జెడ్పిటిసి రేగం మత్య లింగం అన్నారు. మండలంలోని తీగలవలస పంచాయతీ కేంద్రంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శివమణి సాయి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శనివారం నిర్వహించారు. 547 మందికి వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన పోషకాహార స్టాళ్లను, వైద్య శిబిరాన్ని జెడ్పిటిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యానికి పోషకాహారం శ్రీరామరక్ష అన్నారు. గర్భం దాల్చిన నాటి నుంచి ప్రతి గర్భిణీ క్రమం తప్పకుండా పోషకాహారం తీసుకోవడం ద్వారా, ప్రసవించిన తరువాత శిశువుకు ముర్రు పాలు పట్టడమే కాక, క్రమం తప్పకుండా టీకాల కార్యక్రమం నిర్వ హించడం వలన వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో వెంకటరావు, ఈవోపీఆర్డీ అశోక్ కుమార్, వైద్య అధికారులు డాక్టర్ అనూష, డాక్టర్ రవికుమార్, డైరెక్టర్ ప్రవీణ్, ఎంపీటీసీ కే నాగరాజు, సర్పంచ్ పి.బేసు, పంచాయతీ కార్యదర్శి సాగర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ హసీనాబేగం, ఎన్ఆర్ఇజిఎస్ ఈసీ వెంకటేశ్వర్లు ఐసిడిఎస్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి: జగనన్న ఆరోగ్య సురక్ష పల్లెకు రక్ష అని ఆరోగ్యాంధ్రప్రదేశే లక్ష్యంగా వైకాపా ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని ఆ పార్టీ అల్లూరి జిల్లా అధ్యక్షురాలు, పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మండలంలోని బెన్నవరం గ్రామ సచివాలయం పరిధిలో ఆ గ్రామ ఎంపీయూపీ పాఠశాల ఆవరణలో ఆ పంచాయతీ సర్పంచ్ బచ్చుల సన్యాసమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు గెమ్మెల సోనీల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎంపీపీ కోరబు అనూష దేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య లతో కలసి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని అదే క్రమంలో ఐసిడిఎస్ ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఐసిడిఎస్ ద్వారా గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. అనంతరం పార్టీ మండల అధ్యక్షుడు మోరి రవి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న 15 వేల సచివాలయాల్లో ప్రతిరోజు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఈ సచివాలయం పరిధిలో ఈరోజు 200 మందికి టోకెన్ జనరేట్ చేయడం జరిగిందని, వారందరికీ వైద్యసేవలు అందించడం జరుగుతుందన్నారు. వైద్య శిబిరంలో వైద్యులు లక్ష్మీకాంత్, రమణ బాబు, శ్రీహరి, జగదీష్ లు రోగులకు వైద్య సేవలు అందించారు.

కార్యక్రమంలో వైకాపా మండల అధ్యక్షులు మోరి రవి, వైస్ సర్పంచ్ గెమ్మిలి నాగేశ్వరరావు, వైకాపా నాయకులు బచ్చెల బొజ్జన్న దొర, జెసిఎస్ మండల కన్వీనర్ పాంగి గుణబాబు, అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, ట్రైకార్ డైరెక్టర్ సుర్ల లోవరాజు, తమ్మంగుల సర్పంచ్ లక్ష్మయ్య, మండల కో-ఆప్షన్ సభ్యులు నాజర్ వలీ, చింతపల్లి ఎంపీటీసీలు దాసరి దారలక్ష్మి, చిందాడ జయలక్ష్మి, ఎంపీడీవో ఆశాజ్యోతి, తహసిల్దార్ లత్సా పాత్రుడు, ఎంఈఓ బోడం నాయుడు, తాజంగి వైస్ సర్పంచ్ గెమ్మిలి రవి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ కురసా తిరుపతి , సోషల్ మీడియా కన్వీనర్ జల్లి రవి , సచివాలయ కన్వీనర్స్, నాయకులు, కార్యకర్తలు వైద్య ఆరోగ్య సిబ్బంది, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అరకులోయ: గిరిజన ప్రాంతంలో జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకుని నాణ్యమైన వైద్య సేవలు పొందాలని గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు జె.వి.మురళి అన్నారు. మండలంలోని బొండాం పంచాయతీ రేగ గ్రామంలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్షా వైద్య శిబిరంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతోందన్నారు. మారుమూల గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఐటీడిఏ పిఓ వి.అభిషేక్, వైద్యాధికారులను అభినందించారు. ఆరోగ్య కార్యకర్త ఇంటింటికి తిరిగి ఇంట్లో ఉన్న సభ్యుల పేర్లు మొబైల్ అప్లికేషన్‌లో నమోదు చేసి ఆరోగ్య సమస్యలను గుర్తించి వైద్యశిబిరం నిర్వహించి వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. ఐటిడిఏ పిఓ వి. అభిషేక్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందన్నారు. 290మందికి వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ నివారణాధికారి డా. విశ్వేశ్వరరావు, ప్రత్యేక వైద్య నిపుణులు డా. వెంకట వివేక్, డా.కావ్య, డా.గోవర్ధన్ రెడ్డి, సుంకర మెట్ట వైద్యాధికారులు డా.కిరన్మయి, డా. ఉపేంద్ర, డా.మోహన్ సాయి, డా. శాంతి, తహశీల్దార్ వేణుగోపాల్, ఎంపిడిఓ వెంకటేష్, జిసిసి డిఎం సింహాచలం, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

97వ వార్డులో పోటాపోటీగా శంకుస్థాపనలు

విశాలాంధ్ర - పెందుర్తి: జీవిఎంసీ 97వ వార్డులో అధికార, ప్రతిపక్షాల మధ్య ఎన్నికల యుద్ధం ప్రారంభమైంది. మంగళవారం జరిగిన అభివృద్ధి పనుల శంఖుస్థాపనలు దీనికి వేదికగా మారాయి. వార్డు పరిధిలో పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ పలు కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసారు. పార్టీ నాయకులు ముమ్మన దేముడు, మెంట్ మహేశ్, సచివాలయ సిబ్బంది, వాటంటీర్లతో కలిసి శ్రమశక్తినగర్, ఎస్సీ బీసీ కాలనీ తదితర చోట్ల ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేసారు. అయితే స్థానిక టీడీపీ కార్పోరేటర్ సేనాపతి వసంత శంకర్రావు అంతకు ముందే ఆయా ప్రదేశాల్లో అవే పనులకు శంకుస్థాపనలు చేయడం విశేషం. తన వార్డు పరిధిలో జరిగే అభివృద్ధి పనులలో ప్రోటోకాల్ పాటించకుండా, స్థానిక కార్పోరేటర్‌కు కనీసం సమాచారం ఇవ్వకుండా అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనకు రావడం దారుణమని టిడిపి నేతలు ఆరోపించారు. గతంలో అదికార పార్టీ నాయకులు ఇలాగే వ్యవహరించారని, ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలు విచారక రమని విమర్శించారు. కార్పోరేటర్ వెంట టిడిపి, జనసేన నాయకులు డుంబూరి ప్రభాకర్, సేనాపతి సోమశేఖర్, కొండబాబు, సంతోష్, ఈశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు.

మేరీ మట్టి - మేరా దేశ్

విశాలాంధ్ర - పెందుర్తి: భారతీయ జనతా పార్టీ పెందుర్తి నియోజకవర్గం కన్వీనర్ గొర్లె రాము నాయుడు ఆధ్వర్యంలో మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. పలు ప్రాంతాలలో తిరిగి ప్రజలను కలిసి మట్టి సేకరించారు. ఈ సందర్భంగా రామునాయుడు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో పార్టీ అధ్యక్షుడు జెపి నడ్డా ఆదేశాల మేరకు మేరీ మట్టి మేరా దేశ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 1 నుంచి సెప్టెంబర్ 15 వరకు పెందుర్తి నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు నియోజకవర్గం స్థాయిలో ప్రతి గ్రామంలో ఇంటికి ఇంటికి వెళ్లి చిటికెడు మట్టి కలశంలో సేకరించినట్లు తెలిపారు. సేకరించిన మట్టి అక్టోబర్ 1 నుంచి 13 మధ్య గ్రామాలనుండి కలశాలు మండల స్థాయికి చేర్చి మం డల స్థాయిలో ఊరేగింపుగా తీసుకెళ్లి మండలంలోని ఆలయంలో భద్రపరిచి ఢిల్లీ తరలిస్తామని రామునాయుడు చెప్పారు.

లలితా చంద్రశేఖర్‌కి స్మారక అవార్డు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: విశాఖ మ్యూజిక్ అకాడెమి వారు స్థానిక కళాభారతి ఆడిటోరియంలో నిర్వహించిన సంగీత కళానిధి డా.నేదునూరి కృష్ణమూర్తి జన్మదిన సంధర్భంగా వారి పేరు మీద నెలకొల్పిన స్మారక అవార్డును ఈ సంవత్సరం విశాఖ నగరమునకు చెందిన ప్రముఖ గాత్ర విద్వాంసురాలు సంగీత సుధానిధి వీరఘంట లలితా చంద్రశేఖర్‌కి ప్రధానం చేశారు. ముందుగా సభలో అకాడెమి ఉపాధ్యక్షులు బి.ఏ.రాజారావు, డా. పేరాల బాలమురళి, కార్యదర్శి ఎం.ఎస్.శ్రీనివాస్, మద్రాస్ మ్యూజిక్ అకాడమి పూర్వ కార్యదర్శి డా.పప్పు వేణుగోపాలరావు ప్రభృతులు జ్యోతి ప్రకాశనము గావించి, లలితా చంద్రశేఖర్‌ని చందన, తిలక, పూమాల, దుశ్శాలువ, నూతన వస్త్రములతో సత్కరించి నేదునూరి స్మారక పురస్కారము, ప్రఖ్యాపన పత్రము బహూకరించారు. లలిత సంప్రదాయ సంగీత గాత్రశైలి, శ్రావ్యమైన గాత్రాన్ని వేదికను అలంకరించిన వక్తలు కొనియాడారు. అనంతరం వీరఘంట లలిత చంద్ర శేఖర్ శిష్య బృందం, పలువురు స్థానిక కళాకారులు, సంగీత సభలు, అభిమానులు వారిని విశేషంగా సన్మానించి అభినందించారు. వయోలిన్ మీద డా.మావుడూరి సత్యనారాయణ శర్మ, మృదంగం పై విద్వాన్ శ్రీ ధన్వాడ ధర్మారావు మరియు మోర్సింగ్ పై విద్వాన్ శ్రీ. గొట్టుముక్కల వేంకటేష్ ల వాద్య సహకరముతో రమణీయముగా సమర్పించినారు.

వైభవంగా వీర శౌర్య జాగరణ యాత్ర

విశాలాంధ్ర - రాంబిల్లి: విశ్వహిందూ పరిషత్ భజరంగదళ్ షష్టబ్ది మహోత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న వీర శౌర్య జాగరణ యాత్ర (రథం) మంగళవారం రాంబిల్లి మండలం వెంకటాపురం, పంచదార్ల, నారాయణపురం తదితర గ్రామాల్లో వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా రాంబిల్లి మండల టీడీపీ అధ్యక్షులు వసంతవాడ దిన్ బాబు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం గ్రామాల్లో మహిళలు, భక్తులు స్వామి వారి రథాన్ని దర్శించుకొని పూజలు చేశారు. గత నెల 30న కవిటిలో ప్రారంభమైన ఈ యాత్ర జిల్లాలో ఈ నెల 14వ తేదీతో ముగుస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ యాత్రలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు సత్యనారాయణ, భజరంగభల్ దళ సభ్యులు అనీల్, సూర్య, పురోహితులు పెంపరాల శేఖర్, వసంతవాడ దిన్ బాబు, నంద గోపాల్, భక్తులు పాల్గొన్నారు.

బీచ్‌లో రాళ్ల మధ్యలో ఇరుక్కున్న యువతి

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: అప్పికొండ బీచ్ వద్ద రాళ్ళ మధ్యలో ఇరుక్కుపోయి 23 గంటలు నరకయాతన అనుభవించిన అమ్మా యిని అప్పికొండ యువకులు కాపాడారు. విషయం తెలుసుకున్న దువ్వాడ పోలీసులు అంబులెన్స్‌లో కేజీహెచ్‌కు తర లించారు. మచిలీపట్నంకు చెందిన కావ్య, ఫణీంద్రలు ప్రేమించుకుని 2వ తేదీన విశాఖకు వచ్చేసారు. గోపాలపట్నంలోని లాడ్జీలో వున్నట్లు ఏసీపీ త్రినాథ్ తెలిపారు. అప్పికొండ సముద్ర తీరానికి వెళ్ళి అక్కడ కొండమీద దేవాలయంలో ఇద్దరు పెళ్ళి చేసుకున్నట్టు పేర్కొన్నారు. అదే సమ యంలో బీచ్‌లో ఇద్దరు దిగినట్టు తెలిపారు. బీచ్ రాళ్ళమధ్యలో అమ్మాయి కాళ్ళు ఇరుక్కుపో వడంతో ప్రియుడు ఫణీంద్ర అక్కడ నుంచి పరా రయ్యాడని పేర్కొన్నారు. ఫణీంద్ర పరారవడంపై దర్యాప్తు చేస్తున్నట్టు మొబైల్ ట్రాక్ ద్వారా ఎక్కడ ఉన్నాడో పట్టుకుంటామని తెలిపారు.

ఎం.కోడూరు పశువుల ఆసుపత్రికి మరమ్మతులు

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగుల మండలం ఎం.కోడూరు గ్రామంలో శిధిలావస్థలో ఉన్న పశువుల ఆసుపత్రికి రెండు లక్షల రూపాయలు నిధులతో మరమ్మతులను చేపడుతున్నట్లు సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు మంగళవారం తెలిపారు. ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు సహకారంతో మాడుగుల ఎంపీపీ వేమవరపు రామధర్మజ ఈ నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గొల్లవిల్లి రాజేష్, చింతలమూర్తి, పడాల అప్పలనాయుడు, వర్క్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కంచె తొలగించేందుకు తరలివచ్చిన దుండగులు

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: గాజువాక మండల పరిధిలోని కూర్మన్నపాలెంలో మంగళవారం రౌడీమూకలు రెచ్చిపోయారు. వివాదాస్పద స్థలంలోని సుమారు వందమంది కంచె తొలగించి భయభ్రాంతులకు గురిచేశారు. గాజువాక మండలం లోగల కూర్మన్నపాలెం సర్వే నెం. 39/1సిలో 1.09 ఎకరాలు దశాబ్దాలుగా ఖాళీగా ఉంది. రెండేళ్ల క్రితంనుంచి సదరు స్థల వివాదం నడుస్తోంది. ఇటీవల కాలంలో ఇరువర్గాలు పోలీసులను ఆశ్రయించారు. సివిల్ తగాద కోర్టులో తేల్చుకోవాలని పోలీసులు సూచించారు. సుమారు 100 మంది వివాదాస్పద స్థలంలోకి చొరబడి కంచెను ధ్వంసం చేశారు. దీంతో వ్యతిరేకవర్గం పోలీసులకు సమాచారం చేరవేయడంతో దువ్వాడ సీఐ బి. శ్రీనివాసరావు సంఘటనా స్థలానికి చేరుకొని దుండగలను చెదరగొట్టారు మూగురుని అదుపులోకి తీసుకొని పోలీస్టేషన్కు తరలించారు. 1980లో అత్తిలి నారాయణరావు నుంచి సర్వే నెం. 39/1, 2లో 9.30 ఎకరాలు కొనుగోలు చేశామని అక్కయ్యపాలెంకు చెందిన బద్దరాజు మురళీరాజు తెలిపారు. అప్పట్లో ఎల్పి నెం. 3/80 తీసుకొని లేఅవుట్ కూడా వేసి 54 మందికి విక్రయించారు. 1981లో అత్తిలి నారాయణరావు నుంచి సర్వే నెం 39 1, 2లో 330 ఎకరాలు కొనుగోలు చేశామని అక్కయ్యపాలెంకు చెందిన బద్దరాజు మురళీరాజు తెలిపారు. అప్పట్లో ఎల్పి నెం. 3/80 తీసుకొని లేఅవుట్ కూడా వేసి 54 మందికి విక్రయించారు. తర్వాత శ్రీ లక్ష్మి గణేష్ విల్డర్కు 2005 లో డెవలెప్మెంటుకు ఇచ్చారు. భూమి మధ్యనుంచి రైవాడ కాలువకు భూసమీకరణ చేయడంతో సదరు సర్వే సబ్ డివిజన్ చేశారు. 39/1ఎ, 1బి, 1సీలుగా విభజించారు. ఇందులో 1బి రైవాడ కాలువలో పోయింది. 39/1ఎ సుమారు 6 ఎకరాలు ఓసన్ గ్రీన్స్ అపార్టుమెంట్లు నిర్మాణం జరిగిపోయింది మిగిలింది 39/1సి 1.09 ఎకరాలు ఖాళీగా ఉండడంతో అక్రమ ణదారులు కల్లుపడింది. అత్తిలి నారాయణరావు తమ్ముడు పెద వెంకటరమణ మంతా సుబ్ర హ్మణ్యం, ముదునూరి శ్రీనివాసరాజులు కొను గోలు చేసినట్లు దస్తావేజు చూపిస్తున్నారు. ఇరువర్గాలు వివాదాస్పద స్థలం తమ దంటే తమదంటూ తగాదా పడుతున్నారు. పోలీసుల సూచనల ప్రకారం బద్ద మురళీరాజు గాజువాక న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. న్యాయస్థానంలో వివాదం నడుస్తుండగా సుబ్రహ్మణ్యం వర్గం స్థల ఆక్రమణకు ప్రయత్నించడం వివాదాలకు తావిస్తోంది. "స్థల వివాదం వెనుక అధికార పార్టీ హస్తం ఉందన్న ప్రచారం జరుగుతోంది. గతంలో అధికార పార్టీ నాయకుడు ఒకరు సదరు స్థలం చదునుచేసి లేఅవుట్ వేసి విక్రయాలకు ప్రయత్నించారు. ఇక్కడ నిర్మించిన షెడ్డు కూడా జీవీఎంసీ తొలగించింది. అధికారపార్టీ అండతోనే ఆక్రమణకు బరితెగిస్తున్నారన్న వాదనలు ఉన్నాయి. పోలీసులు ఇరువర్గాలను స్టేషన్ కి పిలిపించి విచారిస్తున్నారు.